# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## విజయపురం మండలాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తాం

**- ఎమ్మెల్యే భానుప్రకాష్, కలెక్టర్ సుమిత్‌కుమార్**

విజయపురం, అక్టోబరు 17 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం గౌరవ ముఖ్య మంత్రి సహకా రంతో విజయపురం మండలాన్ని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. నగరి నియోజకవర్గం విజయ పురం మండలం కోసలనగరంలో పరిశ్రమల ఏర్పాటుపై అంబ త్తూరు ఇండస్ట్రీయల్ మానుఫాక్చరింగ్ అసోసియేషన్ ప్రతినిధు లతో కోసలనగరంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో కలసి ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోసలనగరంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు ఏ-బ్లాక్‌లో 1500 ఎకరాలు భూమిని గుర్తించడం జరిగిందని, పారిశ్రామిక వాడకు అవసరమైన నీటి సదుపాయం, రోడ్డు,మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. తెలుగుగంగ ద్వారా నిరంత రాయంగా నీటిని అందించడం జరుగుతుం దన్నారు.



విజయపురంలో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

పరిశ్రమలకు అవసరమైన భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పూర్తి స్టాంప్ డ్యూటి ప్రభుత్వమే భరించి రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరుగుతుం దన్నారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ పరిశ్రమల హబ్ ఏర్పాటుతో నియోజకవర్గం అభివృద్ధి చెంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్‌లు ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. వీరితో పాటు ఆర్డీవో అనుపమ, ఆర్‌అండ్‌బీ డీఈ సుజాత, తహసీల్దార్ కిరణ్, ఏపీఐఐసీ అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## దోమాలో...దోమలు!

**కురుస్తున్న వర్షాలతో మరింత బెడద**

ప్రభాతవార్త-తిరుపతి:




స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో అనేక కాలనీల్లో దోమల బెడద తీవ్రంగా ఉంది. అసలే మారిన వాతావరణం...వరచూ కురుస్తున్న వర్షాలకు మురికికాలువలు, చెత్తాచెదారం నిల్వఉండే చోట్ల దోమలు బెడద మరీ తీవ్రంగా ఉందని నగరవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు ఎక్కువవడంతో చిన్నపిల్లలు జ్వరాల బారిన పడుతున్నారు. నగరంలోని సగానికిపైగా వార్డుల్లో మురికి కాలువలు, వర్షపు నీరు నిల్వతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. 50 డివిజన్లు ఉండగా చాలాకాలనీల్లో దోమల బెడద ఎక్కువైందని జనం వాపోతున్నారు. ప్రతిరోజూ ఫాగింగ్ చేయాల్సిన నగరపాలక ఆరోగ్యవిభాగం కాలనీల్లో సాయంత్రం వేళ ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల మరీ తీవ్రమైంది. వర్షాకాలం ఆరంభంతో దోమలు వృద్ధికి కాలువల్లో నీరునిల్వఉండకుండా చూడటం, పారిశుధ్యంపై దృష్టి సారించాలి.ముఖ్యంగా నగరంలోని సుందరయ్య నగర్, రైల్వేకాలనీ, స్కావెంజర్స్ కాలనీ, శివజ్యోతినగర్, ఆర్‌సిరోడ్డు, త్యాగరాజనగర్, పెద్దకాపులేఔట్, ఆర్‌సిరోడ్డు, ఎస్‌బిఐ కాలనీ, నారాయణపురం, కొర్లగుంట, ఎస్వీనగర్, పద్మావతినగర్ తదితర అనేక కాలనీల్లో స్వయంగా అధికారులు పర్యవేక్షిస్తున్నా చిన్నచిన్న వీధుల్లో చెత్త, కాలువల్లో నీరునిలచి దోమల బాధ జనం ఇబ్బంది పడుతున్నారు. దోమల నివారణకు కాలువల్లో మందులు స్ప్రేచేయడం, సాయంత్రం ప్రతి వీదిలో ఫాగింగ్ చేయాలని జనం కోరుతున్నారు.

**-దోమల నివారణకు చర్యలు: ఆరోగ్యఅధికారి డాక్టర్ యువఅన్వేష్**

వర్షాలు కురుస్తుండటంతో చాలావరకు మురికినీటి కాలువలను పారిశుధ్యసిబ్బంది శుభ్రం చేస్తున్నారని, అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ ఆరోగ్యఅదికారి డాక్టర్ యువఅన్వేష్ తెలిపారు. ప్రజలు కూడా ఇళ్ళముందు చెత్తపడేయకుండా చెత్త వాహనాల్లో వేయాలని, పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. నగరంలో అనేక కాలనీల్లో ఫాగింగ్ చేపడుతున్నామన్నారు. వీలైనంత వరకు డివిజన్లు వారీగా కాలనీల్లో ఫాగింగ్ జరుగుతుందన్నారు.

## అవుట్ సోర్సింగ్ సిబ్బందిపై చిత్తూరు అర్డీఓ విచారణ

**- త్వరలో గాంధీ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు - కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ**

చిత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ఎస్సీ కాలనీల స్మశాన వాటికల అభివృద్ధికి సంబంధించి 10 లక్షల రూపాయలు ఎంపీ నిధులు కేటాయిస్తున్నట్లు, అలాగే జడ్పీ నిధుల నుండి మరో 20లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం-1989 అమలుపై జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ దూడి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, డిఆర్‌ఓ మోహన్‌కుమార్, సాంఘీక సంక్షేమశాఖ డిడి విక్రమ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు




కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం

ఒకసారి డివిఎంసి సభ్యులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాలు నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ సమావేశ ంలో ఎంపీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, వారి ప్రతి సమస్యకు సత్వర పరిష్కార మార్గం చూపాలన్నారు. అంబేద్కర్ పేరిట పిసిఆర్ జూనియర్ కళాశాలలో లైబ్రరీ ఏర్పాటు చేస్తామన్నారు. తంబళ్ళపల్లికి చెందిన ఎస్సీ విద్యార్థి డాక్టర్ విద్య అభ్యసిస్తున్నాడని అతని విద్యకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డివిఎంసి కమిటీ సభ్యులు జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ళను సందర్శించి సమస్యలను గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశించారు. కాణిపాకం దేవస్థానంలో శానిటేషన్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది పలు సమస్యలను ఎదుర్కొంటు న్నారని, అక్కడ 190 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, వారి సమస్యలను పరిష్కరించడానికి చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులను విచారణ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆపై పరిశీలించి తగు చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తా మన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో పలమనేరు అర్డీఓ భవానీ, నగర అర్డీఓ అనుపమ, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి డిఎస్పీలు పాల్గొన్నారు. అలాగే ఈ సమావేశంలో డివిఎంసి సభ్యులు బి.మునీంద్రనాయక్, వి.రాజ్‌కుమార్, టి.వరలక్ష్మి, జివి రమణ, ఎం.శేషాద్రి, కె.శంకర్, ఎస్.మునస్వామి, దామోదరం, రఘురాం, ఎస్.రవి. ఎ.కుమార్, సారధి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పి నుహిరా ఎక్కడ...?

**-పట్టుకుంటే అసలు దోషులు బయటకు -ఇప్పటికే ఆర్‌పి ని తొలగించిన పిడి -నూతన పిడి జాలా ఎఫ్రాయిమ్**

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్16 ప్రభాతవార్త : ఆర్‌పి నుహిరా దాదాపు కోటి రూపాయలు 46 గ్రూపు సంఘాలకు సంబంధించిన సభ్యుల డబ్బులను స్వాహా చేసి పరారు అయిన సంఘటన అందరికీ విధితమే. ఈమెపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఒకపక్క బాధిత సంఘం సభ్యులు, మరోపక్క బ్యాంకు అధికారులు, ఇంకొక పక్క మెప్మా అధికారులు ఈస్ట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. గ్రూప్ సభ్యుల డబ్బులను తిన్న ఆర్పీలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు సీరియస్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. గ్రూపు సభ్యుల డబ్బులు తిని పరారైన నుహిరాను పట్టుకుంటే ఎవరు దోషులు అనేది బయటకు అవకాశం కనిపిస్తుంది. దీనిపై ఇప్పటికే ఈస్ట్ పోలీసులు రంగంలోకి దిగి నుహిరాను పట్టుకునేందుకు ముమ్మర దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఇదివరకు గ్రూప్ సభ్యుల డబ్బులు మింగిన ఆర్పి ల కూడా దర్యాప్తు చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది.

**- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు**

వార్త దినపత్రికలో వచ్చిన రెండు కథనాలకు ఆయన స్పందించారు. తిరుపతి జిల్లా మెప్మా పీడీగా పిడి జాలా ఎఫ్రాయి మ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జిల్లాలోని 13 వేల డ్వాక్రా సంఘాలపై ప్రధానంగా ఆర్పీలపై డేగ కన్ను పెట్టారు. ఇప్పటికే బాధిత గ్రూపు సంఘాల లో ఆడిట్ చేయడానికి ఆదేశాలు జారీ చేస్తూ ఎక్కడైతే ఆర్పీలు అవినీతికి పాల్పడ్డారు వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. గ్రూప్ సభ్యులు వారి వారి డబ్బులను నేరుగా బ్యాంకులో చెల్లించాలని ఇతరుల మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఎవరైతే గ్రూప్ సభ్యుల డబ్బులను మింగి పరారైనారు వారిపై పోలీసులు దర్యాప్తులో దోషులను తేలితే వారి నుండి డబ్బులను రికవరీ చేసి బాధితులకు అందజేస్తామన్నారు.

## మెడికల్ కాలేజీలను... ప్రైవేటుపరం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తాం

**- వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని**

వెంకటగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేసినందుకు నిరసనగా వెంకటగిరిలోని ఎన్ జే ఆర్ భవనంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నియోజకవర్గం కలిసి కాకాని ప్రారంభించారు. కరోనా సమయంలో పేదలకు వైద్యం అందలేదని జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండగా ఒకేసారి అన్ని జిల్లాల్లో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదల వైద్యం కోసం ఏర్పాటుచేసిన ఈ మెడికల్ కళాశాలలను సీఎం చంద్రబాబు నాయుడు ప్రైవేటు పరం చేయాలని రంగం సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రైవేటుపరం చేస్తే వాళ్ల ముడుపులు ఉంచుతారని ఆ దురాలోచనతో ప్రైవేట్ పరం చేస్తున్నట్లు చెప్పారు. అక్రమ మద్యం ఈ ప్రభుత్వంలోనే ఎక్కువగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అక్రమ మద్యం అమ్మకాలు జరగలేదన్నారు. అక్రమం మద్యంపై మేము పోరాటం చేస్తుంటే తమపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. అక్రమ కేసులు పెట్టడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా మారిందన్నారు. మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేయడానికి నిరసిస్తూ కోటి సంతకాలు సేకరించి గవర్నర్కు ఇస్తామని తెలిపారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త లేదని రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోటి సంతకాలు కూడా చాలు అని రాష్ట్ర ప్రజలందరూ సంతకాలు చేసి మెడికల్ కాలేజీలో ప్రైవేటు పరం చేయడాన్ని ఆపాలని తెలిపారు. మెడికల్ కాలేజీల్లో పేదలకు వైద్యం అందించేందుకు వైసిపి ప్రభుత్వం నిర్మిస్తే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేటుపరం చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ తిరుగుబాటు చేస్తారని చెప్పారు. రెడ్ బుక్కుకి డిజిటల్ బుక్‌కి తేడా ఉందని రెడ్ బుక్కు లో అక్రమ కేసులు పెట్టడమే పని చెప్పారు. డిజిటల్ బుక్‌లో అక్రమ కేసులు వివరాలను పొందుపరిస్తారని చెప్పారు. మరల జగన్మోహన్ రెడ్డి సీఎం అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ నక్కా భానుప్రియ, వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కోడూరు కలపలత రెడ్డి, ఎస్ఈసీ సభ్యులు మస్తాన్ యాదవ్, వైస్ చైర్మన్ బాలయ్య, ఉమామహేశ్వరి, మున్సిపాలిటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు గోపాలకృష్ణ, సుబ్బారావు,నారాయణ, పూజారి లక్ష్మి, విజయలక్ష్మి, మండల కన్వీనర్లు శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, చింతల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సంతకం చేస్తున్న నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

## యువతకు మెరుగైన ఉపాధి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్. వెంకటేశ్వర్**




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమల శాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో మే, 2025 నుండి 2378 పరిశ్రమలకు గాను 2314 అనుమతులు ఇచ్చామని మరో 58 పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 33 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 5.49 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 12, విద్యుత్ సబ్సిడీ 8, వడ్డీ రాయితీ 10, సేల్స్ టాక్స్ రాయితీ 3, యూనిట్లకు ఆమోదించారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు.

పరిశ్రమలకు సంబంధించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏ.పి.ఐ.ఐ.సి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏ.పి.ఐ.ఐ.సి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, రవాణా శాఖ అధికారి మురళి మోహన్, ఎల్.డి.ఎం రవి కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నాసిరకంగా కాలువ పనులు... నీట మునుగుతున్న పంట పొలాలు

తొట్టంబేడు,అక్టోబర్ 17 ప్రభాతవార్త: నాయుడుపేట-రేణిగుంట 6లేన్ల రోడ్డు నిర్మించటంతో రాక పోకలకు ఎంతో ఉపయోగకరంగా మారింది. అయితే రోడ్డు పనులు చేసిన కాంట్రాక్టర్లు సర్వీసు రోడ్డుపక్కన నిర్మించిన కాలువలు దిశ దెశ నిర్దేశం లేకుండా నిర్మించారు. నాసిరకం పనులతో వర్షపు నీరంతా పంట పొలాల్లోకి వెళుతుంది. దాంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్డు తొట్టంబేడు, శ్రీకాళహస్తి మండలాల్లో పంట పొలాలకు పక్కనే పోతుంది. తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి వద్ద పరిస్థితి అధ్వాన్నంగా ఉందని రైతులు వాపోతున్నారు.రోడ్డుపక్కన వర్షం నీరు తరలించటానికి సైడ్ కాలువలు నిర్మించారు.కానీ ఆ నీటికి అవుట్ లెట్ ఏర్పాటు చేయలేదు. సైడ్ కాలువల్లో వచ్చిన నీరు ఎక్కడకి వెళ్ళాలి అనే దిశ లేకుండా నిర్మించారని రైతులు ఆరోపిస్తున్నారు. పెద్ద కన్నలి నుంచి పొయ్యకొత్తూరు వరకు సర్వీస్ రోడ్డుపక్కనే కాలువలు నిర్మించారు.ఈ కాలువను చెంబేడు కాలువకు లింక్ చేయాలి.కానీ ఆలా చేయలేదు. దాంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నీరు పంటపొలాల్లోకి వెళుతుంది. దాంతో వరి పైరు దెబ్బతింటుందని వాపోతున్నారు. కాలువ నిర్మించే సమయంలోనే ఈ సమస్యను తాము అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించుకోలేదని దాంతో ఇప్పుడు తాము సమస్యను ఎదుర్కొంటున్నట్లు వివరించారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి పరిష్కరించాలని కోరుతున్నారు.ఇక మూడు నెలల పాటు వర్షా కాలం ఉంటుందని పంట పొలాల్లో నీరు నిలిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు.



వర్షం నీరు పంటపొలాల్లో చేరిన దృశ్యం

## అంగరంగ వైభవంగా ... యువతరంగ్ 2025

**- ఎస్వీయూలో అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు - నేటితో యువతరంగ్ -2025 ముగింపు - విజేతలకు నేడు బహుమతుల ప్రదానం**

తిరుపతి విద్య, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ఎస్‌వియులో యువతరంగ్-2025 కార్యక్ర మం అంగరంగ వైభవంగా సాగుతూ ఉంది. గత మూడు రోజులుగా వేడుకగా సాగిన ఈ కార్యక్రమం శనివారంతో ముగియనుంది. మూడు రోజులుగా చేపట్టిన సంగీత,నృత్య, సాంస్కృతిక పోటీల్లో విజేతలను శనివారం బహుమతులతో సత్కరిస్తారు. మూడు రోజులపాటు ఎస్వీ యూనివర్సిటీలో యువత రంగ్-2025 కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. యూనివర్సిటీ లోని విద్యార్థులతో పాటు అనుబంధ కాలేజీలు, తిరుపతి నగరంలోని విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.యూనివర్సిటీలో కళా ప్రదర్శనలతో సందడి చేశారు. యువతరంగ్-2025తో ఎస్వీ యూనివర్సిటీలో సాంస్కృతిక శోభ వెల్లి విరిసింది.ఈ కార్యక్రమాలను స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి వి మురళీధర్,కల్చర్ అఫైర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కళ్యాణ్,డాక్టర్ రంజిత్ కుమార్, స్వరూప్,డాక్టర్ ఉదయ్, రాజశేఖర్,ప్రసన్న, న్యాయ నిర్ణేతలు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




**- హోరెత్తించిన యువతరంగ్-2025 పోటీలు:**

యువతరంగ్ -2025 లో భాగంగా శుక్రవారం చేపట్టిన సాంస్కృతిక పోటీలు జోరుగా హుషారుగా సాగాయి. ఇండియన్ గ్రూప్ సాంగ్, వెస్టన్ గ్రూప్ సాంగ్, వెస్టన్ సోలో ఇన్స్ట్రుమెంటల్, ఇండియన్ క్లాసికల్ డాన్స్, ఫోక్ డాన్స్, ట్రైబల్ డాన్స్ తోపాటు వక్తృత్వం, చర్చాగోష్టి, స్పాట్ పెయింటింగ్, కార్టునింగ్ వంటి పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాకారుల ప్రతిభను న్యాయ నిర్ణయితలు నిశితంగా పరీక్షించారు.

**- ఆతిథ్యం అదరహో:**

యువతరంగ్ -2025 కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు అధ్యాపకులు న్యాయ నిర్ణేతలకు గొప్ప ఆతిథ్యాన్ని కల్పించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు వసతి, భోజన, వైద్య, రవాణా సదుపాయాలు కల్పించారు. నోరూరించే వంటకాలను ప్రత్యేకంగా వండించి వడ్డించారు. ఆతిథ్యం పట్ల విద్యార్థులు అందరూ సంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం ఆటల పోటీలు నిర్వహించనున్నారు.

**- నేడు ఎస్వీయూకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి రాక:**

యువతరంగ్ -2025 సమాపనోత్సవానికి రాష్ట్ర యువజన క్రీడా రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, కంచర్ల శ్రీకాంత్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. ప్రత్యేక అతిధులుగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ విజయభాస్కరరావు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మాదాల భూపతి నాయుడు పాల్గొంటారు. సాంస్కృతిక పోటీల్లో విజేతలను ఈ సందర్భంగా వీరు సత్కరిస్తారు. గత మూడు రోజులుగా ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న యువతరంగ్- 2025 కార్యక్రమం శనివారం ముగియనుంది.

## ఏడు నెలలకే తెగిన... ఏడడుగుల బంధం!

**-అమ్మానాన్న మరో జన్మలో బాగా చూసుకుంటా! -ఇల్లరికానికి వత్తిడి... అప్పుల బాధ ఉరేసుకొని సచివాలయ ఉద్యోగి ఆత్మహత్య**

శ్రీకాళహస్తి రూరల్,అక్టోబర్ 17 ప్రభాతవార్త : వివాహామైన ఏడు నెలలకే జీవితం మీద విరక్తి. తాను ధరించిన లుంగీతోనే ఉరేసుకొని తనువు చాలింపు. ఇల్లరికానికి అత్తామామల వేధింపు. భార్య అవసరాలను తీర్చటానికి ఇబ్బడి ముబ్బడిగా అప్పులు. మానసిక వేదన, వేధింపుల వత్తిడి తట్టుకోలేక పోయాడు. చనిపోతూ అమ్మానాన్నలకు సారి! వచ్చే జన్మలో అయినా మిమ్ముల్ని బాగా చూసుకుంటానంటూ ఆవేదన,ఇది ఏర్పేడు మండలం కందాడు దళితవాడకు చెందిన నిరంజన్ మానసిక సంఘర్షణ. శ్రీకాళహస్తి మండలం బివి పురం గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బొంద నిరంజన్(27) గురువారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన సంచలనంగా మారింది. ఆతని ఆత్మహత్యకు ప్రత్యేకంగాకారణాలు తెలుసుకోవాల్సిన పని లేదు. ఆతనే 'సూసైడ్‌నోట్' రాసాడు. ఏర్పేడు సిఐ శ్రీకాంత్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఏర్పేడు మండలం కందాడు గ్రామానికి చెందిన బొంద నిరంజన్ (27) శ్రీకాళహస్తి మండలం బివి పురం సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఆతను కందాడు దళిత వాడకు చెందిన బొందమునెయ్య, సాయమ్మ దంపతులకు రెండవ కుమారు. ఆతనికి అదే దళిత వాడకు చెందిన సుబ్రమణ్యం,చంద్రికల కుమార్తె విద్యాప్రియతో ఈ ఏడాది మార్చి 12న వివాహం జరిగింది. ప్రస్తుతం విద్యాప్రియ గర్భవతి.వీరి కాపురం కొంత కాలం సజావుగా సాగింది.అయితే అత్తమామల మాటలు విని భార్య వత్తిడి తీసుకురావటంతో నిరంజన్ అప్పులు చేయక తప్పలేదు. ఇక తిప్పలు పడక తప్పలేదు. ఓ వైపు కుటుంబంలో సయోధ్య లేకపోవటం మరో వైపు అప్పుల బాదతో వత్తిడిలో మానసిక సంఘర్షణకు గురైన నిరంజన్ గురువారం రాత్రి గ్రామ శివారులోని కర్మక్రియల మండపం వద్ద లుంగీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిరంజన్ అర్ధరాత్రి అవుతున్నా ఇంటికి రాకపోవటంతో కుటుంబసభ్యులు ఊరంతా గాలించారు. కర్మక్రియల మ ండపం వద్ద చెట్టుకు వేలాడుతూ కనబడటంతో లబొదిబొ అంటూ పోలీసులకు సమాచారం అందించారు.



ఆత్మహత్య చేసుకున్న నిరంజన్

**సూసైడ్ నోట్ ...**

మృతిచెందిన నిరంజన్ ముందుగానే ఆత్మహత్మకు సిద్ధపడ్డాడు. ఈ సందర్భంగా తన ఆత్మహత్మకు సంబం ధించిన కారణాలను రాస్తూ తల్లిదండ్రులకు క్షమాపణ కోరాడు.'అమ్మానాన్న ఇక సెలవు.. ఇంకో జన్మలో మిమ్మల్ని బాగా చూసుకుంటా ... దీన్ని బట్టి పోలీసులు అత్తామామ, భార్య వేదింపులు అప్పులు ఎక్కువ కావటంతో జీవితంపై విరక్తి చెంది జలవన్మరణానికి పాల్పడి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. పోలీసులకు మనవి అంటూ మొదలుపెట్టి నాభార్య, అత్తమామలు, వాళ్ళ ఇంట్లోనే ఉండాలని(ఇల్లరికం) తన తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులతో మాట్లాడవద్దని హింసిస్తున్నట్లు అత్తారింటి వారు నా దగ్గర చాలా అప్పులు చేయించారని అమ్మానాన్న సారీ నాన్నా ఇక సెలవు ఇంకో జన్మలో మిమ్మల్ని బాగా చూసుకుంటా అంటూ ఉండటంతో పోలీసులు భార్య, అత్తమామాలను అదుపులో తీసుకొని వాస్తవాలేమిటో విచారిస్తున్నారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## న్యాయమూర్తిపై దాడి అనాగరికం : ఎమ్మార్పీఎస్



**చౌడేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై చెప్పుతో విసరడం అనాగరికమని ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, గోవిందుల న్నారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి గవాయ్‌పై న్యాయవాది రాకేష్ కిషోర్ బూటుతో వేయడం పట్ల నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన, వినతి పత్రాన్నందించారు. చెప్పు విసిరిన న్యాయవాదిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ పారతికి వినతి పత్రాన్నందించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు హరి, ప్రభాకర్, రెడ్డెప్ప, సుబ్రమణ్యం, రవి, నాగరాజ, ధనుంజయ, రామయ్య, ప్రసాద్, శంకరనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీలో ప్రతిభ కనబరచిన చౌడేపల్లి ఆటగాళ్ళు



**చౌడేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఉన్నతపాఠశాలలో జరిగిన 69వ. ఎస్‌జిఎఫ్ఐ అండర్ 17-14బాల బాలికల కబడ్డీ పోటీల్లో చౌడేపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరచారు. పలమనేరు డివిజన్‌లోని 10మండ లాలకు చెందిన 44జట్లు పాల్గొన్నాయి. హోరాహో రీగా జరిగిన పోటీల్లో అండర్-17బాలికల విభాగంలో చౌడేపల్లి మొదటిస్థానం, వి.కోట ద్వితీయస్థానంలో నిలచింది. ప్రధానోపాధ్యాయురాలు రేణుక, పిడి రాజేంద్ర, అజయ్, కోఆర్డినేటర్ వెంకటేష్, డివిజన్ పరిధిలోని పిడిలు, పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేయాలి



**కుప్పం,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై కోర్టులో దాడికి తెగబడిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజ్‌కుమార్,డికెపల్లి మురుగేష్ పేర్కొన్నారు. ఈమేరకు తహశీల్దార్ చిట్టిబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి ఈ అంశంపై సీనియర్ జడ్జిలతోవిచారణ చేయించాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఎంఆర్‌పిఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయలకు నేతలచే ఘన నివాళులు



**కుప్పం,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** విజయనగర సామ్రాజ్యాధీశుడు అయిన శ్రీకృష్ణదేవరాయలకు కుప్పంలో బలిజ సంఘం నేతలు ఘనంగా నివాళులు అర్పి ంచారు. రాయలవారి వర్ధంతి సందర్భంగా స్థానిక అమ రావతి కాలనీ సమీపంలోని రాయలవారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గోపీనాథ్, నేతలు ప్రభాకర్, మంజు,సత్యేంద్రశేఖర్, సోమశేఖర్, విసి మంజునాథ్, హర్షధర్మతేజ, రమేష్, సోమశేఖర్, నాను తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్..ఎంఎస్‌పి నేతల నిరసన



**రామకుప్పం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** సుప్రీ ంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నేతలు తహశీల్దార్ కౌలేష్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం నిరసన ర్యాలీ చేపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, నేతలు వెంకటేష్, పాపన్న, గోవిందప్ప, జయప్ప, రవీంద్ర, రమేష్, విజయ్‌కుమార్, నాసిర్, రియాజ్, రంగప్ప,సెల్వరాజ్, వెంకటప్ప, మణికంఠ పాల్గొన్నారు.

## శాంతిపురంలో ఎంఆర్‌పిఎస్ నేతల ధర్నా



**శాంతిపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడిని నిరశిస్తూ శాంతిపురం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఎస్‌పి నేతలు రవీంద్ర, పాపన్నల అధ్వర్యంలో ధర్నాచేపట్టారు. ఈసందర్భంగా జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు ప్రకాష్, కో ఇన్‌చార్జ్ వెంకటేష్ మాట్లాడుతూ చీఫ్ జస్టిస్‌పై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగినదాడి అన్నారు. ఈ దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన బాధాకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో నేతలు గోవిందప్ప, జయప్ప, వెంకటరమణ, లక్ష్మణ్, నరసింహులు, వెంకటేష్, రమేష్, విజయ్‌కుమార్, పళని పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విజయం సాధించాలి : ఎమ్మెల్సీ



**శాంతిపురం,అక్టోబర్ 17 ప్రభాతవార్త:** వైకాపా నేతలు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా ముందుకుసాగాలని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఏడవమైలులో వైకాపా పంచాయతీ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈకార్యక్రమంకు ఆయనముఖ్యఅతిథిగా హాజరై ప్రస ంగించారు. కడపల్లి పంచాయతీ అధ్యక్షుడిగా మురుగేష్, ఉపాధ్యక్షులుగా లోకేష్, సుధాకర్‌ను ఎన్నుకున్నారు. అబకలదొడ్డి పంచాయతీ అధ్యక్షుడిగా వీరప్ప, ఉపాధ్యక్షులుగా గురుస్వామి, గోవిందప్ప, కర్లగట్ట పంచాయతీ అధ్యక్షు డిగా వెంకటాచలం, ఉపాధ్యక్షులుగా వెంకటముని, వెంకటేష్, మొరసనపల్లి అధ్యక్షుడిగా జానకిరాం, తుమ్మిశి అధ్యక్షుడిగా చెంగమరాజు,నడి ంపల్లి అధ్యక్షుడిగా రమేష్, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నేతలు కోదండరెడ్డి, చక్రపాణిరెడ్డి, దండపాణి, కృష్ణమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్,ఎవి జయరాం పాల్గొన్నారు.

## అభినవ భగీరథుడు సిఎం చంద్రబాబు : ఎమ్మెల్సీ



**శాంతిపురం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** శ్రీశైలం నుంచి కుప్పానికి కృష్ణాజలాలు తెచ్చిన అభినవ భగీరథుడు సిఎం చంద్రబాబునాయుడు అని ప్రభుత్వ విప్ కంచర్లశ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం , పికెఎం ఉడా ఛైర్మన్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం దండికుప్పంచెరువులో జలహారతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. కృష్ణాజలాలతో చెరువులు నిండుతుండ ంతో రైతులకళ్లల్లో ఆనందంగా కన్పించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, నేతలు జనార్ధనరెడ్డి, విశ్వనాథనాయుడు, చంద్ర, మణి, రమేష్, విజయ్‌కుమార్, రాజు, ఉయ్యాలజయరాంరెడ్డి, రాధాకృష్ణ, బాలు, సుగుణమ్మ, చంద్రకళ, అనసూయ పాల్గొన్నారు.

## బాలికలు స్వయం సమృద్ధి సాధించాలి

**తవణంపల్లె, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** బాలికలు స్వయం సమృద్ధి సాధించి అన్ని రంగాలలో ముందుండాలని ఎంఈఓ-2 ఎ.మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అరగొండ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ బాలికలు ప్రతి ఒక్కరూ చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జి.నాగరత్నం, పి లావణ్యలు మాట్లాడుతూ బాలికలు బాల్య వివాహాలకు దూరంగా వుండాలని తెలిపారు. అలాగే మండల సీహెచ్ఓ జ్ఞానశేఖర్ మాట్లాడుతూ బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, ఆరోగ్య కార్యకర్త సుబ్రమణ్యంరెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవల్లో చీపురుపల్లె ఎమ్మెల్యే



**కాణిపాకం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కళా వెంకట్రావ్ శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని సన్నిధిలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి



**కాణిపాకం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవదాస్ కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకు న్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనం

## కార్మికుల సమస్యలు పరిష్కారం



**చిత్తూరుహెల్త్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షుడు ఎస్.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు కోట్ల మంది ప్రజలకు రోగాలు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్న వారి సమస్యలను నవంబర్ 3వ తేదీలోపు పరిష్కరించాలని లేకుంటే పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సంఘ నాయకులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాలు



**పూతలపట్టు, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్రవారం ఉదయం 10 గంటలకు అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం ఎంఈఓ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంఈఓ వన్ వాసుదేవన్, పిఓపిఆర్డి శ్రీనివాసులు, ఐసి డిసి సూపర్వైజర్ భారతి, హోమియో డాక్టర్ వాణి పాల్గొన్నారు. బాలికలను ఉద్దేశించి బాలికల సంరక్షణకు చేయవలసిన పనుల గురించి ప్రతి ఒక్కరు వివరించారు. ఈ కార్యక్రమానికి మండలంలో 11 పాఠశాలు పాల్గొనగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ముగ్గురు చొప్పున పాల్గొన్నారు. వారికి బహుమతులు ప్రధానం చేసారు.ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి సింధు, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, విద్యార్థులు, పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ మీద దాడి రాజ్యాంగం మీద దాడే

**సోమల, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి మీద దాడి రాజ్యాంగం మీద దాడి చేసినట్లేనని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపిస్తూ సోమల బస్టాండ్ లో శుక్రవారం ఉదయం ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి మురళి మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ మీద దాడి చేయడం హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ మధుసూదన్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మంద రామనాథం, జయ ప్రకాష్, వెంకటరామయ్య, మొగిలి ఈశ్వరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

## కల్యాణి రేవులో రెండో రోజూ గాలింపు



**పలమనేరు టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పలమనేరు రూరల్ మండలం కాలువపల్లె అటవీ ప్రాంతంలో కల్యాణిరేవు జలపాతంలో రెండో రోజూ శక్రవారం కూడా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నెల 16న పలమనేరు పాతపేటకు చెందిన యూనిస్ (23) తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళిన విషయం తెల్సిందే. నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో స్నేహితులు నీటిలో నుండితిరిగి వచ్చారు. ఐతే నీటిలో దూకిన యూనిస్ ఈత రాక గల్లంతయ్యాడు. దీంతో సాయంత్రం కావడం చీకటి పడడంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. తిరిగి శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పోలీసులు, అటవీశాఖ, అగ్ని మాపక సిబ్బంది ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళను దించి తాళ్ళు, టైర్లు, వలలతో ప్రవాహంలో గాలించినా ఫలితం కనిపించలేదు. ఈ పరిస్థితిలో యూనిస్ మృతదేహం ఎక్కడ చిక్కుకుందో అంతు బట్టడంలేదు. పోలీసులు మాత్రం మృతదేహం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

## మున్సిపల్ వర్కర్లకు యూనిఫామ్‌లు పంపిణీ



**పలమనేరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** దసారా కానుకగా పలమనేరులో మున్సిపల్ వర్కర్లకు శుక్రవారం యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద కమీషనర్ కెవి రమణారెడ్డి ఈ యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా దసరా కానుకగా మున్సిపల్ వర్కర్లకు యూనిఫామ్‌లు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఇటీవల పలమనేరు మున్సిపాల్టీకి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అవార్డు రావడానికి మున్సిపల్ సిబ్బంది ముఖ్య కారణమని ఇదే విధంగా విధులు నిర్వహించి మరింత పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.

## నవంబర్ 7నుండి మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె



**పలమనేరు టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** మున్సిపల్ పారిశుధ్య కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోతే నవంబర్ 7నుండి నిరధిక సమ్మె తప్పదని ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ పార్కులో మహాత్మా గాంధీ విగ్రహానికి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఎఐటియుసి నాయకులు రఘుబుర్ర, మంజునాథ్ బాబు, రమేష్, శ్రీనివాసులు, జాన్ ఆనంద్, హెచ్ బాబు, సి.మురళి, లక్ష్మమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మగుడి చైర్మన్‌గా శ్రీధర్‌నాయుడు...24న ప్రమాణ స్వీకారం



**పలమనేరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పలమనేరులో వెలసిన తిరుపతి గంగమ్మ దేవస్థానం గుడి కమిటీ చైర్మన్‌గా గంటావూరుకు చెందిన శ్రీధర్‌నాయుడు నియమితులయ్యారు. అధికారికంగా ఈ నెల 24 న ఆయన గంగమ్మగుడిలో ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ మేరకు శుక్రవారం గుడి ఆవరణలో సమావేశమై తీర్మానించారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి దేవాదాయ శాఖ అధికారులు ప్రమాణ స్వీకారానికి హాజరవుతారు. కొత్తగా నియమితులైన ఆలయ కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తారు.

## క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కల్గిస్తాయి : గువ్వల



**చౌడేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గించి, శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి)అన్నారు. మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలలో డివిజన్ స్థాయి అండర్-14, 17బాల, బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కబడ్డీకి పుంగనూరు ప్రాంతం పెట్టింది పేరన్నారు. క్రీడలు ఆరోగ్యమే కాకుండా ఆర్థికంగాను ఎదుగుదలకు ఉపయోగకరమన్నారు. పూల చంద్రమౌళి, విజయ భాస్కర్‌రెడ్డి, బాబునాయుడు, బోయకొండ సుబ్బు, సోము, పవన్, అర్జున్‌రాయల్, మునివెంకటప్ప, మంజునాథ్‌రెడ్డి, వెంకట్రమణ, ప్రధానోపాధ్యా యురాలు రేణుక, పిడి రాజేంద్ర, కోఆర్డినేటర్ వెంకటేష్, డివిజన్‌లోని పిడిలు, పిఇటిలు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## బాలికలు భవిష్యత్ శక్తిస్వరూపిణిలు



**చౌడేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** బాలికలు సమాజంలో భవిష్యత్ శక్తిస్వరూపిణిలని ఎంపిడిఓ లీలామాధవి, ఐసిడిఎస్ సిడిపిఓ రాజేశ్వరీలన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఉన్నతపాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఫోక్సో చట్టం, బాల్యవివాహాల కల్గే అనర్థాలు, గుడ్‌టచ్-బ్యాడ్‌టచ్, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆటల పోటీలు నిర్వహించి దాదాపు 60మంది బాలికలకు ప్రోత్సా హక బహుమతులందించారు. ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, మండలస్థాయి అధికారిణిలు, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్త ప్రభావం



### రోడ్డుకిరువైపులా తొలగిన పిచ్చిమొక్కలు

**చౌడేపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రపల్లి-ఠాణాకొత్తఇండ్ల మద్యగల తారురోడ్డుకి రువైపులా వున్న పిచ్చిమొక్కలను తొలగించారు. ఈమేరకు ఇటీవల " రోడ్డుపైకి దూసుకొస్తున్న పిచ్చి మొక్కలు " అన్న శీర్షికన వార్తలో కథనం ప్రచురితమైన విషయం విధితమే. స్పందించిన అధికారు లు జెసిబి సాయంతోపిచ్చిమొక్కలను తొలగించారు. దీంతో ఆయా గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి



**కుప్పం,అక్టోబర్ 17 ప్రభాతవార్త :** బెంగళూరు -చెన్నై రైలు మార్గంలో ఓ గుర్తు తెలియని వృద్ధురాలు రైలు ఢీకొని మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతురాలికి 60-65 ఏళ్ల వయసు ఉంటుందన్నారు. ఎవరైనా మృతురాలిని గుర్తు పడితే 9000716436, 807488806నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## వైభవంగా మహా సంప్రోక్షణ



**పుంగనూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రముఖ పురాతన శైవక్షేత్రమైన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో నిర్వహించిన మహా సంప్రోక్షణ మహోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా రుత్వికులు శైవాగమోక్త పద్ధతిలో హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి లింగానికి ఫల, పంచామృతాలతో పాటు పవిత్ర జలాలతో అభిషేకం చేశారు. రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు జరిపి, భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, ఆలయ కార్య నిర్వహణ అధికారి కమలాకర్, ఆలయ ప్రధాన అర్చకులు బాలసుబ్రహ్మణ్యం దీక్షితులు, రామోదీక్షితులు, ప్రకాష్, శివకుమార్, రవి తదితరులు పాల్గొన్నారు

## జస్టిస్ గవాయిపై దాడి దారుణం



**పుంగనూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పట్టణంలోని కార్యాలయం ఎదుట శుక్రవారం ఆధ్వర్యంలో దళితుల ఆత్మగౌరవ నిరసన కార్యక్రమం జరిగింది. ఇటీవల సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింహులు మాట్లాడుతూ, దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రతిష్ఠ దెబ్బతినేలా చేసిన ఈ దాడి దారుణమని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్టీ గురుకులానికి స్థలం ఇవ్వండి

**పుంగనూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పుంగనూరులోఎస్టీ బాలికల గురుకుల పాఠశాలకు ఐదు ఎకరాల స్థలము కేటాయించాలి. ప్రస్తుతం ఉన్న బాలికల పాఠశాలలో రూ.15 లక్షలకు మరుగుదొడ్ల నిర్మాణం కొరకు పనులు చేపట్టాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విభాగ సభ్యుడు బాణావత్ మునేంద్ర నాయక్ తెలిపారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన సందర్భంగా పలు ప్రతిపాదనలు చేశామన్నారు. గిరిజన వృద్ధులకు యాభై ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు.

## పట్టణంలో పారిశుద్ధ నిర్వహణ



**పుంగనూరు అక్టోబర్ 17 ప్రభాతవార్త:** పట్టణంలో పారిశుద్ధ నిర్వహణకు ప్రజలు కూడా సహకరించాలని కమిషనర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవలో నిత్యం నిమగ్నమై ఉండే పారిశుద్ధ్య కార్మికుల కృషి అభినందనీయమని, కాలువలలో చెత్త వేయకుండా వీధులలో చెత్త వేయకుండా ప్రజలు కార్మికుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారికి ప్రభుత్వం యూనిఫాంలు, చీరలు, నూనె తదితర అవసర వస్తువులు అందించడం ప్రశంసనీయమని అన్నారు. కార్మికులు తమ విధులను మరింత నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కడికక్కడే ఏళ్ల సమస్యలకు పరిష్కారం



**చిత్తూరురూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** చిత్తూరుశాసన సభ్యులు గురజాల జగన్‌మోహన్ ప్రజల వివరిస్తున్న సమస్యలను ఆలకించడమే కాకుండా అక్కడికక్కడే పరిష్కరించి తన ప్రత్యేకత చాటుకొన్నారు. శుక్రవారం నగరపాలక పరిధి 15వ డివిజన్ శ్రీలంక కాలనీలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర్షపు నీరు వెళ్లడానికి దారి లేక ఇళ్ల మధ్య నిలిచిపోతుండడంతో ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి పరిశీలించి, నీరు వెళ్లేందుకు అవసరమైన కాలువ తవ్వడానికి వీలుగా దిగువ నున్న భూమి యజమానితో మాట్లాడి ఒప్పించి అప్పటికప్పుడే యజమానితోనే భూమి పూజ చేయించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, కమీషనరు నరసింహప్రసాద్, ఆర్డీవో శ్రీనివాసులు, ఎంహెచ్‌వో డా. లోకేష్, తహశీల్దారు కులశేఖర్, తెదేపా నాయకులు ఈశ్వరరావు, నీరజాక్షులనాయుడు, వెంకటేష్ యాదవ్, రాము. నరేష్, పచ్చయప్ప, వరలక్ష్మి, ఆనంద్, ఇందిర, చిట్టిబాబు, బాబు, ఆర్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## వినతులను సకాలంలో పరిష్కరించండి : మేయర్



**చిత్తూరురూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న వినతులను సకాలంలో పరిష్కరించాలని మేయర్ అముద అధికారులకు సూచించారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల నుంచి హౌసింగ్, రెవిన్యూ, మున్సిపల్, ఉపాధి అవకాశాలపై 28 వినతులు అందగా పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మెన్ త్యాగరాజులు, ఎంఈ వెంకటరామిరెడ్డి, డిఈ వెంకటరమణ, డిప్యూటీ తాహసిల్దార్లు ఇబ్రహీం, తెదేపా నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దళిత డిఎస్పీపై దౌర్జన్యం!



**చిత్తూరురూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త:** డిఎస్పీ హోదాలో పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందిన అధికారిపై దౌర్జన్యం జరిగినా పోలీసు ఉన్నతాధికారులు కేసు నమోదు చేయకపోవడం దురదృష్టకరమని దళిత సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆరోపించారు. శుక్రవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ కార్వేటినగరం కత్తిరిపల్లెకి చెందిన డిఎస్పీ జనార్ధన్‌రావు ఆ గ్రామంలోనే కొనుగోలు చేసిన తన భూమిలోకి వెళ్లనీయకుండా అగ్రకులస్తులు దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై నగరి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని, తిరిగి జనార్ధన్‌రావుపైనే కేసు నమోదు చేస్తామని పోలీసులు చెప్పడం బాధాకరమని, పోలీసుశాఖలో దళితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. జిల్లా ఎస్పీ స్పందించి దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి

**సదుం, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 490 వ వర్ధంతి శుక్రవారం సదంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు అనంతరం ఆయన దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు రాయల రాజ్యం లో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో సదుం బలిజ సంఘం నాయకులు గట్టు రమేష్ కృష్ణమూర్తి, కటారీ రామయ్య, గణేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛకు రక్షణ




**చిత్తూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త:** వ్యవస్థలో లోటుపాట్లను ఎత్తిచూపే పత్రికలపై కేసులు నమోదు చేయడం, వేధింపులకు గురిచేయడం ప్రశ్నించే కలానికి సంకెళ్ళు వేయడమేనని జిల్లా ఎపియూడబ్ల్యూజె, చిత్తూరు ప్రెస్‌క్లబ్ నాయకులు పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఎపియుడబ్ల్యూజె, చిత్తూరు ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎపియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కాళేశ్వర్‌రెడ్డి, కోశాధికారి అనిల్, ఉపాధ్యక్షులు శివప్రసాద్‌లు పాల్గొన్నారు. నిరసన అనంతరం డిఆర్ఓ మోహన్‌కుమార్‌ను కలిసి విలేకరులు వినతిపత్రం అందజేశారు.

## ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరిన ఎమ్మెల్యే



**కాణిపాకం, అక్టోబర్ 17 ప్రభాతవార్త** అయ్యప్ప దీక్ష బూని 41 రోజుల మండల దీక్షలను పూర్తి చేసుకుని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ నియోజకవర్గంలోని తన అనుచరులతో కలసి శుక్రవారం కాణిపాకంలో ఇరుముడి కట్టుకుని శబరిమల బయలు దేరి వెళ్ళారు. మండల దీక్ష పూర్తి చేసుకున్న ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ శుక్రవారం కాణిపాకం చేరుకుని స్థానిక మణికంఠేశ్వరాలయంలో ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరి వెళ్ళారు. ఇరుముడి కట్టుకున్న అన ంతరం కాణిపాకం స్వామివారిని దరి ్శంచుకున్నారు వారికి ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## గర్భకండ్రిగ రైతుల సమస్యలు పరిష్కరించాలి

### - సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ

కోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: కోట మండలం వెంకన్నపాలెంలోని గర్భకండ్రిగ భూములకు పరిష్కారం చూపాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌ను శుక్రవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ కోరారు. గర్భకండ్రిగ భూ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే వివరించారు. త్వరలోనే ఆ సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యేకు కలెక్టర్ హామీ ఇచ్చారు. కోట మండలం వెంకన్నపాలెం గ్రామంలో ఉన్న 344.77 సెంట్ల భూమి గర్భకండ్రిగగా నమోదు కావడంతో ఈ భూములు రిజిస్ట్రేషన్ జరుగుతున్నా మ్యుటేషన్ కావడం లేదు. గత ప్రభుత్వంలో రైతులు ఎమ్మెల్యేకు అప్పటి కలెక్టర్‌కు పలుమార్లు కలిసి వినతిపత్రం సమర్పించినా ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయింది. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్ రైతులతో కలిసి



సమస్యలను ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ రైతులతో పాటు సర్పంచ్‌ను విజయవాడలో ముఖ్యమంత్రి కార్యాలయం, రెవెన్యూశాఖ మంత్రిని కలిసి సమస్యను వివరించారు. ఆ సమస్య పరిష్కరించాలని నాటి జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్‌కు ఆదేశాలిచ్చారు. సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో మే నెలలో తహశీల్దార్ జయజయ రావుతో కలిసి నివేదిక రూపొందించారు. సమస్య పరిష్కారం రాకపోవడంతో శుక్రవారం సర్పంచ్ మధుయాదవ్ ఎమ్మెల్యేని కలిసి కలెక్టర్‌కు వివరించారు. దీంతో ఎమ్మెల్యేకి సర్పంచ్ మధుయాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు



కోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: మండలంలోని విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో శుక్రవారం బెంగళూరుకు చెందిన మారెటా కంపెనీ ఫైనలియర్ ఎలక్ట్రికల్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. కంపెనీ ప్రతినిధి కౌశిక్ విద్యార్థులకు కంపెనీ విధి విధానాలు వివరించారు. మొత్తం 120 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొనగా ఆన్‌లైన్ పరీక్షకు 17 మంది ఎంపికయ్యారు. ఈ 17 మందికి టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించగా, వీరిలో 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రాంగణ ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.3 లక్షలు చెల్లిస్తారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ ఎన్.కిషందర్ పాల్గొన్నారు.

## జస్టిస్ గవాయ్‌పై దాడిని నిరసిస్తూ సీపీఎం నిరసన

సూళ్లూరుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ స్థానిక సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండు సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఎం పట్టణ కార్యదర్శి ఎస్‌కె రియాజ్ మాట్లాడుతూ ఈ దాడి ప్రజాస్వామ్యంపై




జరిగిన దాడి అని, మతోన్మాద శక్తులు జాగ్రత్తగా లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రావు, డి.రఘు, ఎస్‌కె అక్బర్‌బాషా, జె.భాస్కర్, వి.చంద్రయ్య, ఎస్‌కె అమీర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దీపావళి కానుకలు

సూళ్లూరుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: పట్టణంలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అటకానితిప్ప బేసిక్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దీపావళి సంబరాల్లో భాగంగా కొత్త దుస్తులు, బాణాసంచాను శుక్రవారం అందజేశారు. ఎంఇఓ కెఎంఎస్ సునీల, సిఐ మురళీకృష్ణ చేతుల మీదుగా ఈ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ఎ.కుయ్యల్, ప్రధానోపాధ్యాయురాలు రేవతి, ఎఎస్‌ఐ శ్రీకుమార్‌రెడ్డి, ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## ఏకొల్లు మార్కెటింగ్ ఏర్పాటుకు సహకరించండి



సూళ్లూరుపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: సూళ్లూరుపేట అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ పరిధిలోని దొరవారిసత్రం మండలం ఏకొల్లు గ్రామంలో నిర్మించతల పెట్టిన మార్కెటింగ్ యార్డు గోడౌన్ నిర్మాణాలకు సహకరించాలని ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్ శుక్రవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఏకొల్లు గ్రామంలోని మూడు ఎకరాల విస్తీర్ణంలో ఈ భూమిని మార్కెటింగ్ యార్డుకు కేటాయించారని, ఇందుకు సంబంధించి నిధులు మంజూరు చేసి సహకరించాలని ఆకుతోట రమేష్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం నుంచి స్థల సేకరణకు సంబంధించి మంజూరు చేయించారని తెలిపారు. అలాగే ఈ విషయమై జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు ఎమ్మెల్యే విజయశ్రీ ప్రత్యేకంగా లేఖ రాశారని చెప్పారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో...మీడియా పాత్ర ఎంతో కీలకం:ఎస్పీ

తిరుపతి హెల్త్, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర ఎంతో కీలకమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అన్నారు. సామాజిక మాధ్యమాలను కూడా మంచి పనుల కోసమే వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ అరవ జయపాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, సుధీక్ష గ్రూప్ కంపెనీల అధినేత, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ డా. వి.వి గిరిల మనవడు డాక్టర్ గౌరవరం సుబ్రహ్మణ్యం శర్మ పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, విశ్రాంత లెక్చరర్ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి. నారాయణస్వామి హాజరై మాట్లాడారు. సమాజ అభివృద్ధి శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా సహకారం మరువలేనిదని ఎస్పీ అన్నారు. మీడియా సంస్థలు, జర్నలిస్టులు అందించే సహాయం ఎంతో విలువైనదని, ఎప్పటికీ గుర్తుండిపోయేదని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో, అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియ జేయడంలో ముఖ్య




పాత్ర పోషిస్తారన్నారు. మీడియా సహకారంతోనే ఎన్నో ప్రభుత్వ కార్యక్ర మాలు విజయవంతం అవుతాయన్నారు. శాంతి భద్రతలు, జిల్లా అభివృద్ధి వంటి అంశాలలో అధికారులకు మీడియా తన వంతు సహకారం అందిస్తుందన్నారు. డాక్టర్ సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ సామాజిక, రాజకీయ సంఘటనలను ప్రజల ముందుంచడంలో మీడియా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. జర్నలిస్టులకు సహకరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. తన సంస్థల ద్వారా ఎంతో మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించానని వివరించారు. ఈ సందర్భంగా జర్నలిజం ప్రాముఖ్యతను వివరించేలా అరవ జయపాల్ రాసిన చైతన్య గీతాన్ని కళాకారులు చలపతి, సుమతి, కృష్ణకుమారి బృందం ఎంతో చక్కగా ఆలపించారు. అనంతరం పలువురు సీనియర్ జర్నలి స్టులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు, ఉప సంపాదకులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వెటరన్ జర్నలిస్టులు, విశ్రాంత పాత్రికేయులు, కవులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారు పేరు ఎన్‌సిసి




పుత్తూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : క్రమ శిక్షణకు మారుపేరుగా ఎన్‌సిసి (నేషనల్ క్యాడెట్ కార్ప్స్) నిలుస్తుందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బాలరాజు చంద్రమౌళి అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి జరిగిన ఎన్‌సిసి ఎంపికలో భాగంగా శుక్రవారం ఎంపికైన 28 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌సిసిలో శిక్షణ పొందిన విద్యార్థులు బహుళ ప్రయోజనాలు పొందేందుకు అవకాశాలు ఎక్కువగా వుంటాయన్నారు. ఎన్‌సిసి ద్వారా సామాజిక సేవ, జాతీయత భావం, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, పోలీస్ శాఖల్లోని ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యం వుంటుందన్నారు. ఎన్‌సిసిలో నమోదైన విద్యార్థులంతా శిక్షణ పూర్తి చేసుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి కెప్టెన్ ఎం.శ్రీనివాసులు, 29 ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన సుబేదార్ ఎన్.కె.సింగ్, సుబేదార్ పి.చిరంజీవి, ఎన్‌సిసి సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్‌టి పై...రవాణాశాఖ వాహనాలతో ర్యాలీ

తిరుపతిరవాణ, అక్టోబర్ 17ప్రభాతవార్త: రవాణాశాఖ ఆధ్వర్యంలో తిరుపతిలో సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్- జిఎస్‌టి 2.0 సంస్కరణ ఉత్సవం తిరుపతి జిల్లా రవాణాశాఖ చేపట్టింది. జిల్లా రవాణా ప్రాంతీయ కార్యాలయంలో రవాణాధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో



వాహనాల కొనుగోళ్లపై జిఎ స్టీరేటు తగ్గింపుతో ప్రజలకు లభిస్తున్న ప్రయోజనాలు, ఆర్థిక ఆదా గురించి అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ఉద్దేశ్యమన్నారు. ఆటోమొబైల్ డీలర్లు, ప్రతినిధులు వాహనదారులు, వినియోగదారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. వాహనపరిశ్రమలో సంస్కరణల ప్రభావం వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యఅతిథిగా రాయలసీమ జోన్ సంయుక్త రవాణాకమిషనర్ కృష్ణవేణి, జిఎస్‌టి అధికారాణి రాజ్యలక్ష్మి, వాహనాలడీలర్లు, ఎంవిఐలు వనం వెంకట సుబ్రమణ్యం, రమణనాయక్, ఆంజనేయప్రసాద్, శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, ఏఓ స్వర్ణలత, వాహనదారులు పాల్గొన్నారు. ఏదైనా ఫిర్యాదు చేయాలనుకుంటే టోల్‌ఫ్రీనంబర్ 1915కు ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు.

## నవంబర్ 5న...యోగుల పర్వతంపై కార్తీకదీపోత్సవం



తిరుపతి, అక్టోబర్ 17ప్రభాతవార్త: ఏకవీర సేవాఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రతాప్ స్వామి ఆధ్వర్యంలో నవంబర్ 5వతేదీ యోగుతపర్వతంపై కార్తీక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి తెలిపారు. రామచంద్రాపురం మండలంలోని యోగుల పర్వతంపై కార్తీకదీపోత్సవం సందర్భంగా పౌర్ణమిరోజు 1,503కిలోల ఆవునెయ్యి, 2007 మీటర్ల వత్తులతో ఆరడుగుల కొప్పెరతో ఆలయం వద్ద కార్తీకదీపం వెలిగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి కళాకారులు కెవన్ రాజ, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, మునేంద్రరెడ్డి, సాయి, విగ్రహాల కళ్యాణి, కస్పా పద్మనాభం, మణి, కొండే చెంగారెడ్డి, బాబు,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వంతరి వేడుకలకు రండి -బిజెపి నాయకులు పిలుపు

తిరుపతిరవాణ, అక్టోబర్ 17ప్రభాతవార్త: ఆరోగ్యదాయక జీవనశైలికి ప్రాతినిధ్యం వహించే ధన్వంతరి జయంతికి నాయీ బ్రాహ్మణులు తరలిరావాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. నేడు గాంధీభవన్ ట్రస్ట్‌లో జరిగే ఈ జయంతి వేడుకలకు ప్రత్యేక ఆహ్వానకరపత్రాలను పంపిణీచేశారు.ఆయుర్వేద ప్రాముఖ్యతను, ధన్వంతరి విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కళ్యాణి, బాబు, దీపక్‌యాదవ్, మునప్ప, మునేంద్రరెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.




## దేవాలయానికి సిమెంటు రోడ్డు ఏర్పాటు

పుత్తూరు రూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే కోటర్స్‌లో వెలసిన శ్రీ నాగాలమ్మ దేవాలయానికి పుత్తూరు పట్టణానికి చెందిన ఈలింద్రం పద్మావతి, శ్రీనివాసులు శెట్టి కుమారుడు శ్రీకాంత్, జయశ్రీ, ఇ.ఎస్.హర్షిత, ఇ.ఎస్.లోకిత్ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో సుమారు 30 వేలు వ్యయంతో అమ్మవారి ఆలయానికి సిమెంటు రోడ్డు ఏర్పాటు చేశారు. అలాగే ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సిమెంటు రోడ్డును ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.



## విద్యార్థులు సిపిఆర్‌పై అవగాహన కల్గి ఉండాలి!



శ్రీకాళహస్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి సిపిఆర్ గురించి అవగాహన కల్గి ఉండాలని ఎంజిఎం డైరెక్టర్ గద్దూరు మయూర్ అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు సిఆర్‌పి అవగాహన సదస్సు ముగింపు సమావేశం నిర్వహించారు. వారం రోజుల పాటు రెడ్ క్రాస్ సొసైటి, ఎంజిఎం హాస్పిటల్స్ సంయుక్తంగా గుండెపోటు సమయంలో ప్రాణాలను ఎలా కాపాడాలి? సిపిఆర్ ఎలాచేయాలి? అనే అంశంపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. రెడ్ క్రాస్ సొసైటి ఛైర్మెన్ శ్రీహరి సారథ్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలను వారం రోజుల పాటు గుడ్లూరు మయూర్ పర్యవేక్షించారు. చివరి రోజు సమావేశంలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నేడు సమాజంలో చోటు చేసుకుంటున్న గుండె జబ్బులకు సంబంధించి ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కల్గి ఉండాలన్నారు. రెడ్‌క్రాస్‌సొసైటీ,ఎంజిఎం సంయుక్తంగా ఇలాంటి సామాజిక కార్యక్రమాలుఎన్నో చేపడతామని వివరించారు.ప్రస్తుతం అవగాహనను ఎంజిఎం జూనియర్ కళాశాల,రాయలసీమ జూనియర్ కళాశాల, విక్రమ్ జూనియర్ కళాశాల,ఆక్స్ ఫర్డ్‌డిగ్రీ కళావాల, వంశీ కళాశాలలో నిర్వహించామన్నారు.

## బ్యాంకు ఛైర్మెన్‌గా ఖాదర్‌బాషా బాధ్యతలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఛైర్మెన్‌గా షేక్ ఖాదర్‌బాషా శుక్రవారం శుభదినంగా భావించి బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు బ్యాంకు నివేదికలను సిఇఓ ధనంజయులు బాధ్యతలు అప్పగించారు. ఛైర్మెన్‌గా ఖాదర్ బాషా, సభ్యులు బాధ్యతలు తీసుకున్నారు. లాభాల బాటలో నడుస్తున్న శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్‌బ్యాంకుకు గతంలో ఖాదర్‌బాషా వైస్‌ఛైర్మెన్‌గా వ్యవహరించారు. శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి బ్యాంకు టౌన్‌బ్యాంకు.పట్టణంలోని చిరువ్యాపారులకు ముద్రా రుణాలతో పాటు పొదుపును నేర్పినది టౌన్‌బ్యాంకు. మధ్యంలో పాలకుల నిర్లక్ష్యంతో బ్యాంకు ఎన్‌పిఏ దిశకు రాగా స్థానిక పాలకులు దానిని మళ్ళీ పూర్వవైభవం తీసుకురావటానికి ఎంతో కృషి చేసారు.



## బైపాస్‌రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన అధికారులు



శ్రీకాళహస్తిఅక్టోబర్ 17 ప్రభాతవార్త: ఏర్పేడు మండలంలోని గుడిమల్లం గ్రామానికి ఆలయానికి సంబంధించి బైపాస్‌రోడ్డు నిర్మాణానికి వివిధ శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు. గుడిమల్లం ఆలయానికి బైపాస్‌రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ భరోసా ఇచ్చిన విషయం విదితమే. ఇక్కడ బైపాస్ నిర్మాణానికి పలుమార్లు స్థానిక శాసన సభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలసి అభ్యర్థించారు. ఇటీవల మాజీ ఛైర్మెన్ బత్తలగిరినాయుడు, ఇఓ రామచంద్రారెడ్డిలు కలసి వినతి పత్రం అందించారు. జనవరిలోపల బైపాస్‌రోడ్డు నిర్మాణానికి పరిశీలిస్తామని భరోసా ఇచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆర్‌అండ్‌బి ఎస్ఇ రాజనాయక్, పంచాయతీ ఇఇ మధు, వారి సిబ్బందితో కలసి పరిశీలించారు.వారికి మాజీ ఛైర్మెన్ బత్తల గిరినాయుడు,ఇఓ రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. పరిశీలనకు వచ్చిన అధికారులను దర్శనం ఏర్పాటుచేసారు. వారికి స్వామిఅ మ్మవార్ల ఆశీర్వాదంతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు.

# గూడూరు డివిజన్

## ఎస్సీ గురుకులాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ



కోట, అక్టోబర్ 17 ప్రభాతవార్త: కోటలోని ఎస్సీ గురుకుల వసతిగృహాన్ని శుక్రవారం ఎంపిడిఓ దిలీప్ కుమార్ తనిఖీ చేశారు. వసతిగృహంలో పారిశుధ్యం, నీటి సరఫరా, గదుల పరిశుభ్రత బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, మేట్రిన్ ఉషారాణి ఉన్నారు.

## సుప్రీం కోర్ట్ జస్టిస్ మీద దాడి చేసిన వారిని శిక్షించాలి



వెంకటగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గావాయిపై దాడికి ఎత్తిన వారిని వెంటనే ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ పల్లిపాటి రవి తెలిపారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. దళితుడైన చీఫ్ జస్టిస్‌పై దాడి చేయడం బాధాకర మన్నారు. ముందుగా తప్పట్లతో పురవీధులు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి చంద్రబాబు

వాకాడు, అక్టోబర్ 17 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతని టిడిపి సీనియర్ నాయకుడు కొండారెడ్డి నందగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం వాకాడు రైతు కేంద్రాలలో ఏవో దీప ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన రైతులకు యూరియా కార్డులు పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టడం అభినందనీయమన్నారు, ఈ యూరియా కార్డుల ద్వారా అర్హుడుగా ఉన్న ప్రతి రైతుకు మూడు విడతల దశలవారీగా యూరియా పంపిణీ కార్యక్రమం అందరికీ న్యాయం జరిగేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామలింగారెడ్డి, కృష్ణారెడ్డి, గ్రామ సహాయకులు దినేష్ దినేష్, వెంకటేశ్వర్లు, రైతులు ఉన్నారు.



## సుప్రీం కోర్టు జడ్జిపై దాడి హేయమైన చర్య



గూడూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు జడ్జిపై దాడి హేయమైన చర్యని దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని గూడూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు జడ్జిపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ దేవదాస్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు జడ్జి పై దాడి అమానుషమని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గొల్లపల్లి సిసింద్రీ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు జడ్జిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయినాథ్, కిరణ్ కుమార్, నవీన్, సాయి, పెంచలయ్య, గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓ

గూడూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం తిరుపతి డీఈఓ కెవిన్ కుమార్ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా డీఈఓ 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి పబ్లిక్ ఎగ్జామ్స్ మీద దిశా నిర్దేశం చేశారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చి పదో తరగతి పరీక్ష ఫలితాలు 100 శాతం వచ్చేలా చేయాలని తెలియజేశారు. మరియు మధ్యాహ్నం భోజనమును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 డి. రవీంద్రబాబు, ఎంఈఓ 2 పి. కాంచన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం బి భారతి, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## రిలే నిరాహార దీక్షలు నిర్వహించిన వైద్యులు



చిల్లకూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, గత 13 రోజులుగా రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యులు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు హామీలు, నెరవేర్చడంలో అమలు చేయలే నందున డాక్టర్లు ఓపి సేవలు నిలిపివేసి రిలే నిరాహారదీక్షలు చేయుచున్నారు. ఇందుకు అనుగుణంగా, వారికీ మద్దతుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో సంఘీభావం తెలుపుతూ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో 99 రద్దు చేయాలి, ఇన్సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధించాలి, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసారు. గిరిజన ప్రాంతాల్లో సేవలందిస్తున్న వైద్యులకు 50 శాతం మూలవేతనంను గిరిజన భత్యంగా మంజూరు చేయడం, చంద్రన్న సంచార చికిత్స కార్యక్రమానికి 5000 రూపాయలు భత్యం మంజూరు, స్థానికత్వం పట్టణ వైద్యాధికారుల సర్వీస్ అర్హత సమస్యలను పరిష్కరించడం ఇతర అన్ని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు.

## కాణిపాకం హుండీల ద్వారా 1.77 కోట్లు ఆదాయం

కాణిపాకం, అక్టోబర్ 17 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు హుండీ లెక్కింపు ద్వారా 1.77 కోట్లు రూపాయలు ఆదాయంగా వచ్చింది. శుక్రవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. ఈసందర్భంగా 28 రోజులకు గాను హుండీల ద్వారా 1,77,02,032 రూపాయలు ఆదాయంగా లభించింది. అలాగే 52 గ్రాముల బంగారు, ఒక కిలో 510 గ్రాముల వెండి ఆదాయంగా వచ్చింది. అలాగే గోసంరక్షణ హుండీ ద్వారా 16,845 రూపాయలు ఆదాయంగా వచ్చింది. నిత్యాన్నదాన హుండీ ద్వారా 20,699 రూపాయలు ఆదాయంగా లభించింది. దీనితో పాటు 139 అమెరికా డాలర్లు, 25 యుఏఈ దినార్స్, 110 కెనడా డాలర్లు,10 యూరో కరెన్సీ,110 ఆస్ట్రేలియా డాలర్లు, 2 సింగపూర్ డాలర్లు,11 మలేషియా రింగిట్స్ ఆదాయంగా వచ్చినట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ.కృష్ణారెడ్డి, హరిమాధవరెడ్డి, ధనుంజయ, ధనపాల్, ప్రసాద్, సీఎఫ్ఓ నాగేశ్వరరావు, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, కాణిపాకం యూనియన్ బ్యాంకు, ఆలయ సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.



## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే



చిత్తూరురూరల్, అక్టోబరు 17 ప్రభాతవార్త: చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ శుక్రవారం సంతపేట పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీటిలోనే నడుచుకొంటూ పరిస్థితిని సమీక్షించారు. బుదమల మొరవ నీరు రహదారులపై ప్రవహిస్తుండడంతో సత్వరం చర్యలు తీసుకోవాలనీ, రోడ్డు పక్కన కాలువలను తవ్వి నీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపట్టాలనీ, ఇందిరానగర్‌లో రోడ్డుపై నీరు నిలవకుండా కల్వర్టుని నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పలుచోట్ల రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లి స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్లపై నీరు ప్రవహించ కుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. కమీషనరు నరసింహ ప్రసాద్, ఎంహెచ్‌వో డా.లోకేష్, ఎంఈ వెంకటరామిరెడ్డి, స్థానిక నాయకులు మోహన్, ఈశ్వర్, నరేష్, పచ్చప్ప, శశి, అశోక్, సూరి, సురేష్,అరుణ,కుప్పన్, సంతపేట డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామి ఆలయ హుండి ఆదాయం రూ.27వేలు

గూడూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త : శ్రీ కోదండ రామస్వామి వారి దేవస్థానం తమ్మినపట్నం గ్రామం, చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా. శ్రీ కోదండ రామస్వామి వారికి అనుబంధ ఆలయం అయిన శ్రీ వీరాంజనేయ స్వామి వారికి చెందిన భూములు శుక్రవారం వేలం పాట నిర్వహించారు. అనంతరం హుండీ ఆధాయం ద్వారా 27,070 రూపాయలు వచ్చాయి. అదే విధంగా దేవస్థానంకు సంబంధించి ప్రొవిజన్లు, పూలు, విద్యుత్ వస్తువులు, ప్లంబింగ్ వస్తువులను టెండర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధేవాదాయ ధర్మధాయ శాఖకు సంబంధించి గూడురు ఇన్స్పెక్టర్ సుధీర్, కార్యనిర్వహనాధికారి వి. గిరికృష్ణ, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కోట సతీష్ యాదవ్, ధర్మకర్తలు కె.సుబ్రహ్మణ్యం, బి.రామయ్య, కె పోలయ్య, కె.రామోజీ, గ్రామ రెవెన్యూ అధికారి బాలాజీ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.